www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

akshithanews    akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 231 | బుధవారం 24, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




## శత్రువు చేతిలో డీకే అరుణ

# కత్తిలా మారారు



- కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా
- బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయి
- 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది
- కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు.

వార్త 5లో



## నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది.

వార్త 2లో



## ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా

ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది.

వార్త 2లో



## బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

- అతడిని గెలపించాల్సిన బాధ్యత అందరిది
- రాజేంద్రనరగ్‌లో ప్రచారం నిర్వహించిన కెటిఆర్

బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతో కాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు.

వార్త 2లో

## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

- డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం
- మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల

2లో





## నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

గౌలిగూడ రామాలయం పూజల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి

వార్త 2లో



## రైతులను నమ్మించి మోసం చేశారు

కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు.

వార్త 2లో




## వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

వివరాలు 6లో..

కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొ న్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని ప్రభాకర్ అన్నారు.

## మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది: ప్రధాని మోదీ

జైపూర్: అక్షిత ప్రతినిధి :

రాజస్థాన్‌లోని టోంక్ సవాయి మాదోపూర్‌లో ఇవాళ ప్రధాని మోదీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో.. ప్రత్యేక ఓటు బ్యాంకు కోసం ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని ఆ పార్టీ ప్రయత్నించిందని, దళితులు.. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను ఆ పార్టీ బ్రేక్ చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాజ్యాంగం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందన్నారు. కేవలం మతం ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ రిజర్వే షన్లను ఇచ్చిందన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజ నులకు దక్కాల్సిన హక్కులను ముస్లింలకు ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు. 2004లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత.. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తగ్గించాలని భావించిందన్నారు. ఆ రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వాలని ప్రయత్నించినట్లు చెప్పారు. ఏపీలో నాలుగు సార్లు ముస్లిం రిజర్వేషన్లను అమలు చేయాలని అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు.



వివరాలు 2లో..



## ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

# నేటి నుంచి కెసిఆర్ బస్సుయాత్ర

### బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

### డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం

### మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాద్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షల కోట్ల నిధులు కావాలని, ఆదాయం లేకుండా ఏ విధంగా హామీలు అమలు చేస్తారో ప్రజలే ఆలోచించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎలక్షన్ ఓరియంటెడ్ తప్ప పీపుల్స్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్ గురించి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు వికె మహేష్, తరుణ ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యునిటీ ప్రతినిధి జయకుమార్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకుల, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈటల కోరారు. అంతకు ముందు ఆయన స్థానికుడైన తాటికొండ పట్టాభి నివాసంలో బ్రేక్‌ఫాస్ట్?కు హాజరై పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

# నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

### గౌలిగూడ నుంచి బందోబస్తు మధ్య ప్రారంభం

### భారీగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

### గౌలిగూడ రామాలయం పూజల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర సందడిగా ప్రారంభమైంది. గౌలిగూడలోని రామమందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర మొదలైంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. గౌలిగూడ రామ్ మందిర్ నుంచి కాచిగూడ, నారాయణ గూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, బన్సీలాల్ పేట్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు శోభయాత్ర సాగనుంది. దాదాపు 13 కిలో మీటర్ల మేర శోభాయాత్ర కొనసాగనుంది. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్‌తో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. దాదాపు 44 చోట్ల ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని పోలీసులు సూచించారు. జై హనుమాన్.. జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో శోభాయాత్ర కొనసాగుతోంది. గౌలిగూడ మందిర్ నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. గౌలిగూడ నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు యాత్ర సాగనుంది. దాదాపు 13 కిలోమీటర్ల మేర యాత్ర సాగనుంది. శోభాయాత్రను పురస్కరించుకుని గౌలిగూడ రామ మందిర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , ఎమ్మెల్యే రాజాసింగ్ , మాజీమంత్రి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్యలో రాంమందిర నిర్మాణం తర్వాత వచ్చిన మొదటి హనుమాన్ జయంతిని దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్నారన్నారు. 550 ఏళ్ళ తర్వాత రాం మందిర్‌లో దివ్యమైన రాముణ్ణి ప్రతిష్ఠించుకున్నామని తెలిపారు. ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది వైభవంగా హైదరాబాద్‌లో హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందన్నారు. రాముడు దేశంలోని 140 కోట్ల మందికి దేవుడన్నారు. అందరూ శ్రీరామ చంద్రుణ్ణి దర్శించుకోవచ్చని వెల్లడించారు. ప్రతీసారి లాగే ఈసారి గ్రాండ్‌గా హనుమాన్ శోభాయాత్ర జరుగుతోందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తనపై కావాలని పోలీసులు కేసులు పెట్టారని మండిపడ్డారు. శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీసులు శోభాయాత్రను లేట్ చేశారని.. తనకేమీ కేసులు కొత్తకాదన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్నానని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.



# బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

### అతడిని గెలిపించాల్సిన బాధ్యత అందరిది

### రాజేంద్రనగర్‌లో ప్రచారం నిర్వహించిన కెటిఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్‌కు మంచి సీట్లు రావాలన్నారు. బీఆర్ఎస్‌కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటదని చెప్పుకొచ్చారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీరాముడు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఓడిపోయినా కూడా శ్రీరాముడికి ఏం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పదేండ్లలో తెలంగాణ ఏం చేశారంటే బీజేపోళ్లకు చెప్పడానికి ఏం లేదు. ఏమన్న అంటే జైశ్రీరాం తప్ప ఇంకోటి లేదు. తెలంగాణకు ఒక్క కాలేజీ, పాఠశాల ఇవ్వలేదు. గుడికి పైసలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. శ్రీరాముడితో పంచాయితీ లేదు. రాముడు బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ కాదు.. రాముడు అందరివాడు.. అందరికీ దేవుడు. బీజేపీ ఓడిపోయిన తర్వాత కూడా శ్రీరాముడు మంచిగా ఉంటడు. ఏం ఫరక్ పడదు. మతం పేరుతో రాజకీయం చేయడం, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ సూచించారు. ఆడబిడ్డలు ఆలోచించి ఓటేయాలి. 2014లో మోదీ ప్రధాని అయినప్పుడు సిలిండర్ ధర తక్కువగా ఉండే. ఇప్పుడు పెంచిండు. మోదీ దేవుడు అని బండి సంజయ్ అంటుండు. మోదీ ఎవరికి దేవుడు..? పెట్రోల్ ధరల పెంచినందుకా..? సరుకు రవాణా ఛార్జీలు పెంచి నిత్యవసరాలు పెంచి బతుకులు ఆగం చేసినందుకు దేవుడా..? జై శ్రీరాం అంటే మనందరం మొక్కుదాం.. తెలంగాణకు నయా పైసా పని చేయని బీజేపీని మాత్రం ఓట్లతోనే తొక్కుదాం.. బుద్ధి చెబుదాం అని కేటీఆర్ అన్నారు.కృష్ణా జలాల్లో మన వాటా తేల్చాలని పదేండ్ల నుంచి కేసీఆర్ అడిగితే ఇంతరకు స్పందన లేదు. వాటా తేల్చలేదు. నీటి చుక్క పంచలేదు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వండి అంటే అది లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే. ఈటల, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు. కిషన్ రెడ్డిని పోటీ చేసేందుకే భయపడేలా చేసిందే బీఆర్ఎస్ అన్న విషయం గుర్తుంచుకోవాలె. రంజిత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వెంటనే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. ఈ నియోజకవర్గంలో చేవెళ్ల మూడో స్థానానికి పరిమితం అవుతుంది అని కేటీఆర్ తెలిపారు.

# రైతులను నమ్మించి మోసం చేశారు

### మండిపడ్డ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్దరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణా రావు, జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

### పార్టీ ఆదేశాల మేరకే పాల్గొన్నట్లు ప్రకటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షుడు, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఓటింగ్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ వెన్నులో వణుకు పుడుతోందనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులు పంచుతుందని మోదీ చెప్పడం బాధాకరమన్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని వర్గాలకు ప్రాతినిథ్యం వహించాల్సిన మోదీ నీచంగా మాట్లాడారని మండిపడ్డారు.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పాలనపై ఆ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మాట్లాడిన వీయోడును వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పరిపాలించింది. ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశ సమగ్రతకే ప్రమాదకరమన్నారు.

# ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

### ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి

### ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టర్బింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.



# ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. మంగళవారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుగగా.. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపిం చగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు రేపటికి (బుధవారం) వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. రేపు మధ్యాహ్నం ఇరువురి వాదనలు రౌస్ అవెన్యూ కోర్టు విననుంది. ఈడీ తరపున సుదీర్ఘ వదనలున్నాయని కోర్టుకు ఈడీ న్యాయవాది జోయబ్ హుస్సేన్ తెలిపారు. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

### బలమైన గాయాలతో వ్యక్తి మృతి

**పెద్దపల్లి,**

పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమా దంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# మోడీని ప్రధానమంత్రిగా మరొకసారి చూడాలని కోరుకుంటున్నారు

## ఈటల రాజేందర్ గెలుపే ధ్యేయంగా ఇంటింటికి ప్రసారం చేస్తున్న జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి





పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కొరకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ మరియు శ్రీ పురం కాలనీలలో నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశంలో మోడీ ని మరొకసారి ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రజలంతా భారతీయ జనతా పార్టీ పట్ల సహనకులంగా ఉన్నారని మరియు దేశం అభివృద్ధి కొరకు మరొకసారి మోడీ ని గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని అందులో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మా రెడ్డి, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, శ్రీపురం కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,విటల్ రెడ్డి, కాల్వ శ్రీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యోచల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మా రెడ్డి, అరవింద్ రెడ్డి, కన్నా రెడ్డి, జంగయ్య గౌడ్, నరేందర్, కిషోర్, సత్యనారాయణ రెడ్డి, నందికొండ వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, కండె రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్‌లో నిత్య పెళ్లి కొడుకు



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ సుందరయ్య నగర్ లో నిత్య పెళ్లి కొడుకు. ఇప్పటికే ఐదు వివాహాలు చేసుకున్న ఘనుడు. ఒకరికి తెలియకుండా ఒకరిని వేరు వేరు చోట్ల ఉంచాడు. ఫిబ్రవరిలో సుందరయ్య నగర్ కు చెందిన సారిక అనే అమ్మాయిని ఇంట్లో నుండి తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. తల్లిదండ్రులు అమ్మాయిని వెతుకుతూ తీరా ఆరా తీయగా నాలుగు వివాహలం బాగోతం బయటపడింది. కామాంధుడు రాజేష్ నుండి మహిళలను కాపాడాలని వేడుకుంటున్న సారిక తల్లి దండ్రులు స్థానిక మహిళలు. స్థానిక పోలీసు వారిని వివరాలు అడుగగా తమ దృష్టికి రాలేదన్నారు. ఫిర్యాదు వస్తె నిత్య పెళ్ళికొడుకు పై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు జన్మదినం సందర్భంగా మజ్జిగ వితరణ



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ జిల్లా ఊకల లోని శ్రీ నాగ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు వారి జన్మదినం పురస్కరించుకొని ఆయన అభిమానులు వరంగల్ చౌరస్తాలో మూలికా సహిత మధుర పోషక లతో కూడిన మజ్జిగ వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాగ దోషాలు, కాల సర్ప దోషాల ఫలితాలను తీసేసి వాటి నుంచి అద్భుతమైన ఫలితాలను ఇచ్చే విధంగా చేసి వారి ఆశీస్సులను అందజేస్తున్న అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు కు నాగ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు వారి కుటుంబ సమేతంగా విచ్చేసి వారి అభిమానులను అభినందించి ఆశీస్సులు అందజేశారు.

# మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేయండి

## మార్నింగ్ వాకర్స్ తో సమావేశానికి హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి





మంగళవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి భారస పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి చే కలిసి ఆటోనగర్ హరిణ వనస్థలి పార్క్ నందు వాకర్స్ సభ్యులచే కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వాకర్స్ సభ్యులకు గతంలో మూత్రశాలాలు ఏర్పాటు చేయడం జరిగింది .కానీ నీటి కనెక్షన్ ఇవ్వలేదు. అనంతరం మేము గెలిచాక నీటి సౌకర్యం కల్పించడం జరిగింది అని గుర్తు చేశారు. అలాగే ఓపెన్ జీమ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది అని తెలిపారు. దానిలో బాగంగా ఓపెన్ జిమ్ ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మరికొన్ని వసతులు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వాకింగ్ ట్రాక్ చుట్టుప్రక్కల మరియు మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది అని తెలిపారు. ఇట్టి వాకింగ్ ట్రాక్ ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది అని తెలిపారు. కావున మరింత అభివృద్ధి జరగాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మన్సురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, లక్ష్మ రెడ్డి,వాకర్స్ సభ్యులు సునీల్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



వరంగల్, అక్షిత బ్యూరో:

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం అందజేసారు. వివరాల్లోకి వెళితే అర్మడ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న డి.కుమార్ గత జనవరి 1వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి రమదేవికి అందజేసారు, ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ పాల్గోన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవం....



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమంతుని శోభ యాత్రను ప్రారంభించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్,నర్సింహ గౌడ్,విరేశం గౌడ్,రాజు ముదిరాజ్,సత్యనారాయణ,శ్రీకాంత్,వెంకటేష్ పాల్గొన్నారు..

# ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు ..రిటర్నింగ్ అధికారి శశాంక.




రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

# గడప గడప కార్యక్రమలో పాల్గొన్న జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి



మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని శివపూరి కాలనీ నందు భా ర స పార్టీ గడప ,గడప కార్యక్రమం నిర్వహించారు. దానిలో బాగంగా మంగళవారం జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి ఇంటి, ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు రంగేశ్వరి, శిల్పరెడ్డి, కవిత,రంజిత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ఉమ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు తరలివెళ్లిన బీజేపీ మండల నాయకులు...



జనగామ, అక్షిత ప్రతినిధి:

మంగళ వారం రోజున బీజేపీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి బీజేపీ జనగాం మండలం నుండి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు బీజేపీ మిత్రులు కార్యకర్తలు, ఆ పై స్థాయి నాయకులు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమం లో భాగంగా జనగామ బీజేపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేశ్ యాదవ్ బీజేపీ జెండా ఊపుతు వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అద్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ జనగామ మండల ఉపాధ్యక్షులు బడుగు మార్కండేయులు, మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్ గౌడ్,బండ శ్రీనివాస్, జనగామ మండల కోశాధికారి విశ్వనాథుల రాజు, కార్యదర్శి మారపాక అనిల్, తదితరులు పాల్గోన్నారు.

# 25న జరిగే కెసిఆర్ గారి రోడ్డు షోను జయప్రదం చేయండి

వలిగొండ:అక్షత,ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 25వ తేదిన జరిగే మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెసిఆర్ గారి రోడ్డు షో ను జయప్రదం చేయాలని భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు..మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. అనంతరం కెసిఆర్ రోడ్డు షో ఏర్పాట్లను భువనగిరి జడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పైళ్ల శేఖర్ రెడ్డి, బిక్షమయ్య గౌడ్ లతో కలిసి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ పరిశీలించారు.



# నల్లాలకు పెట్టినమోటార్లు స్వాధీనము

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:



సూర్యాపేట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డ్ లలో ఇంటి నల్లా కనెక్షన్ లకు నేరుగా మోటార్లు పెట్టి నీటిని వాడుకుంటున్న గృహల ను ఈరోజు స్పెషల్ డ్రయివ్ చేసి నేరుగా పెట్టిన మోటర్లను మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశంల మేరకు ఏ.ఈ వరుణ్ ,మున్సిపల్ నీటి సరఫరా ఎలక్ట్రికల్ సిబ్బందితో 16 మోటార్లను స్వాధీనము చేసుకోవడం జరిగింది.. పట్టణ గృహా యజమానులు తమ ఇండ్లలో నల్లా కనెక్షన్ కు మోటార్లు నేరుగా పెట్టవోద్దు అని పెట్టినచో ఇంటి నల్లా కనెక్షన్ కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించడం తో పాటు క్రిమినల్ కేసు నమోదు మరియు రూ 10000/- లు వేయడం జరుగున్నన్నారు.

సంపాదకీయం...

# యుద్ధాలు వద్దనండి




'వద్దనండి, వద్దనండి, యుద్ధాలు వద్దనండి/ శాంతి దూతలారా! దేశాధినేతలారా!/ భావి భారతీయులారా! భారతమ్మ బిడ్డలారా!/ వద్దనండి!'దేవేంద్ర విరచిత గీతం సుమారు నలభై ఏళ్ల క్రితం ఆబాల గోపాలం పాడుకుంటూ, శాంతి నినాదాల ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శనల్లో పాల్గొనేది. అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను న్యూట్రన్ బాంబుతో (సంపదను యథాతథంగా ఉంచి మనుషులను, జీవాలను బలిగొనే బాంబు ప్రపంచాన్ని బెదిరిస్తూ ఉంటే, ఆరుద్ర గారు న్యూట్రాను బాంబు కట్టె రీగనోడా! నీవు పెట్రేగిపోతున్నావు రీగనోడా! అనే పాటతో నినదించాడు.ప్రస్తుతం అలానే ప్రజా ఉద్యమాలతో అనుసంధానంగా ఎక్కడికక్కడ శాంతి ఉద్యమాలు నడపవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ప్రజలకు యుద్ధ ప్రమాదాలను తెలుపుతూ శాంతి చైతన్యం మరల పాదుకొల్పాల్సిన స్థితి నెలకొన్నది.యుద్ధాలకు ప్రధాన కారణం సామ్రాజ్యవాద ఆర్థిక దోపిడే అన్న సత్యాన్ని కామ్రేడ్ లెనిన్ పదే పదే నొక్కి చెప్పేవాడు. ప్రచ్ఛన్న యుద్ధం కాదు సాక్షాత్తు ప్రత్యక్ష యుద్ధాలే నేడు పక్కలో బల్లాల్లా మనతో పాటు మన వెంట నడుస్తున్నాయి.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గత రెండేళ్లకు పైగా కొనసాగుతూనే ఉన్నది. ఈ యుద్ధంలో దాదాపు అయిదు లక్షల మందికి పైగా ప్రజలు విగతజీవులయ్యారని అంచనా. ఎవరూ విజేతలైనా అంతిమంగా బలైపోయేది పసిపిల్లలు, చిన్నారులు, మహిళలు, అమాయకపు ప్రజానీకమే.ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా సైన్యం పంపితే అణుయుద్ధం జరిగే ప్రమాదం ఉన్నదని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించడంతో పరిస్థితి కొంత సద్దుమణిగింది. రష్యాతో పోరాడేందుకు తాము ఉక్రెయిన్‌కు సైన్యాన్ని పంపబోమని అమెరికా వైట్‌హౌస్ ప్రకటించవలసి వచ్చింది.మే చివరలో రష్యా కొత్త దాడిని ప్లాన్ చేస్తునట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపిస్తున్నాడు. దక్షిణ ఉక్రెయిన్ దాడిలోని ఒడెసా పట్టణంలో రష్యా చేసిన క్షిపణులదాడిలో ఇటీవల పదహారు మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఈ పోరాటం రష్యా ఆధీనంలోనే ఉన్నది.కాగా, ఇజ్రాయిల్‌పై ఇరాన్ తాజాగా చేసిన ఆయుధ దాడి నుంచి తప్పించుకోవడానికి గగనతల రక్షణ చట్రాన్ని ఇజ్రాయిల్ ఏర్పాటు చేసుకున్నది. అలాంటి రక్షణ చట్రాన్ని తమకు ఎందుకు కల్పించలేదని జెలెన్‌స్కీ ఇప్పుడు అమెరికా నాటో దేశాలను ప్రశ్నిస్తున్నాడు. అసలు రష్యాపై ఉక్రెయిన్‌ను ఎగదోసింది ఈ నాటో దేశాలే. మాకు అవసరమైనన్ని ఆయుధాలను సరఫరా చేయకపోతే మేమెలా రష్యాను ఎదుర్కోగలం? అంటూ వాపోతున్నాడు జెలెన్‌స్కీ. పైగా ఇజ్రాయిల్ నాటో సఖ్య దేశం కాకపోయినా, నాటో దేశాలు ఇజ్రాయిల్‌కు అండగా ఉంటున్నాయని, ఈ పక్షపాత వైఖరి ఏమిటని ఆక్రోశిస్తున్నాడు. చివరకు అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తాము గెలిచే అవకాశం లేనే లేదని కుండబద్దలు కొట్టాడు.ఇదిలా ఉండగా జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్‌లో ఉన్నట్టు, అలాంటి రసాయనాల ఆయుధాల వ్యాప్తికి అది సిద్ధమవుతున్నట్టు రష్యా పేర్కొంటున్నది. రెండేళ్లకు పైగా సాగుతున్న ఈ యుద్ధంలో ఇప్పటికి రష్యా పద్దెనిమి శాతం ఉక్రెయిన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నది.అందులో రెండు స్వతంత్ర ప్రాంతాలు కూడా ఉండటం గమనార్హం.ఇలాంటి పరిస్థితుల్లో రష్యాను ఎదుర్కొనే సత్తా ఉక్రెయిన్‌కు లేనేలేదని, అయినా జెలెన్‌స్కీ ఇంకా పశ్చిమ దేశాల సాయం కోసం ప్రాకులాడటం ఆశ్చర్యం గొలుపుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఏతావాతా తేలిందేమిటంటే అమెరికా, నాటో దేశాల చేతుల్లో బందీ అయిన జెలెన్‌స్కీ అనవసరంగా కాలుదువ్వుతూ యుద్ధం పేరిట అసంఖ్యాక ప్రాణనష్టానికి కారణం అవుతున్నట్టు అర్థమవుతున్నది.ఆర్నెల్ల క్రితం అక్టోబరు 7న ఇజ్రాయిల్‌పై హమాస్ ఆకస్మిక దాడితో ప్రారంభమైన ఇజ్రాయిల్ %-% పాలస్తీనా యుద్ధం ఇప్పటికి ముప్పై వేల మందికి పైగా ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నది. గాజాను సమూలంగా నేలమట్టం చేసేందుకు వెనుకాడేదిలేదని ఇజ్రాయిల్ విర్రవీగుతున్నది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న సిరియా రాజధాని డమాస్కస్ లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడి చేసి ముఖ్య అధికారులు పన్నెండు మందిని బలితీసుకున్నది. ఇరాన్ ఇందుకు ప్రతీకార చర్యగా ఇజ్రాయిల్‌పై క్షిపణులను, డ్రోన్‌లను ప్రయోగించింది. ప్రాణ నష్టం సంభవించనప్పటికీ యుద్ధ మేఘాలు కారుమబ్బులా పశ్చిమాసియా అంతటా కమ్ముకున్నాయి. మరల ఇజ్రాయిల్ ఇందుకు ప్రతీకారంగా ఇరాన్‌పై, ఆ దేశ అధినేత అయితుల్లా ఖొమెన్ 85వ పుట్టిన రోజున శుక్రవారం నాడు పెద్ద ఎత్తున క్షిపణులతో విరుచుకుపడింది. ఇలా యుద్ధ దాడులు-ప్రతి దాడులతో పరిస్థితి పూర్తిగా విషమించింది.ఇరాన్‌కు మద్దతుగా హెజ్బులా హైతి వంటి తీవ్రవాద సంస్థలు ఎర్ర సముద్రంలో మెరుపు దాడులు చేస్తూ నౌకా రవాణా చర్యలను స్తంభింపచేస్తున్నాయి. చమురు రవాణాకు ఆటంకం ఏర్పడి పరిస్థితులు అతలాకుతలం అవుతున్నాయి. ఈ సంస్థల దాడులు నివారించాలనే ఉద్దేశ్యంతో అమెరికా బ్రిటన్‌లు రంగంలోకి దిగుతున్నాయి. ఇజ్రాయిల్‌తో అమెరికా బ్రిటన్‌లు ఇలా చెట్టపట్టాలేసుకుని తిరగడం పట్ల చమురు కేంద్రమైన పశ్చిమాసియా నేడు రావణ కాష్టంలా మండుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు ఇరాన్‌తో ఇజ్రాయిల్‌గాని ఒకవేళ కయ్యానికి కాలు దువ్వితే తాను ఏమాత్రం రక్షించబోనని అమెరికా పైకి అంటున్నది. అమెరికా పాలకులు ఎవరైనా ఇజ్రాయిల్‌ను వెనకేసుకురావడం జగమెరిగిన సత్యం. కారణం పెట్టుబడిదారులు-ఆయుధ వ్యాపారుల మధ్యగల 'జిగినీ' దోస్తీ.ఒకవేళ అమెరికా గాని ఇజ్రాయిల్‌కు మద్దతుగా దాడికి దిగితే తానూ రంగప్రవేశం చేయవలసి ఉంటుందని రష్యా ఇక్కడ కూడా ప్రకటించింది. కాబట్టి గాజా యుద్ధం ప్రపంచాన్ని చుట్టుముడుతుందా? అన్న భయాందోళనలు ఎల్లెడలా వ్యక్తం అవుతున్నాయి. అమెరికా అండదండలు లేకుండా ఇజ్రాయిల్ చెలరేగలేదు.

## భారత్‌లోకి టొయోటా ఫార్చ్యునర్ లీడర్ ఎడిషన్



బెంగళూరు :

ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ కంపెనీ టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) కొత్తగా భారత మార్కెట్లోకి తన ఫార్చ్యునర్ లీడర్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ ఎస్‌యువిని 2.8 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో 201 హెచ్‌పి పవర్‌తో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఫార్చ్యునర్ లీడర్ ఎడిషన్‌లో అనేక కొత్త ఫీచర్‌లను జోడించినట్లు టికెఎం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహ ర్ తెలిపారు. కాగా దీని ధరను ఆ కంపెనీ వెల్లడంచలేదు.

## ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలలపై నిషేధం

### హాంకాగ్ ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ :

భారత్‌కు చెందిన ప్రముఖ మసాలల తయారీ సంస్థలు ఎవరెస్ట్ ఫుడ్స్, ఎండిహెచ్‌లకు హాంకాంగ్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. ఆ రెండు కంపెనీలకు చెందిన మసాల ఉత్పత్తుల్లో క్రిమిసంహారకాలు మోతాదుకు మించి ఉన్నాయని స్పష్టం చేసింది. ఎవరెస్ట్ మసాల దినుసుల్లో ఇథిలీన్ ఆక్సైడ్ మోతాదుకు మించి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని సింగపూర్ ప్రభుత్వం గత వారం తెలిపింది. తాజాగా హాంకాంగ్ సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ (సిఎస్ఎఫ్)అథారిటీ విభాగం ఏప్రిల్ 5న నిర్వహించిన




సాధారణ తనిఖీల్లో ఎండిహెచ్ గ్రూప్ తయారు చేసిన మద్రాస్ కర్రీ ఫౌడర్, సాంబార్ మసాల్ ఫౌడర్, కర్రీ ఫౌడర్‌లలో ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తించామని అధికారికంగా ప్రకటించింది. దీంతో మసాల దినుసుల్ని అమ్మకాల్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఎవరెస్ట్ గ్రూప్ తయారు చేసిన కూరల మసాలల్లో పురుగుమందుల్ని గుర్తించినట్లు తెలిపింది. ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా వాడొద్దని అక్కడి ప్రజలకు సింగపూర్ ఫుడ్ ఏజెన్సీ సూచించింది.

# రిలయన్స్ లాభాల్లో 2 శాతం తగ్గుదల




## క్యూ4లో రూ.18,951 కోట్లుగా నమోదు

న్యూఢిల్లీ :

ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) లాభాలు తగ్గాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లోని మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 18,951 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.19,299 కోట్ల నికర లాభాలు సాధించింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ4 లాభాల్లో 1.8 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ రెవెన్యూ 11.3 శాతం పెరిగి రూ.2,40,715 కోట్లకు చేరింది. కంపెనీ మొత్తం వ్యయాలు 11.45 శాతం పెరిగి రూ.2,17,529 కోట్లుగా నమోదయ్యాయి. ఆర్ఐఎల్ 2023-24కు గాను రెండో సారి డివిడెండ్‌ను ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్ చెల్లింపునకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇంతక్రితం రూ.9 డివిడెండ్‌ను చెల్లించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో మొత్తంగా 2.6 శాతం వృద్ధితో రూ.9,14,472 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇంతక్రితం ఏడాదిలో రూ.8.91 లక్షల కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8.09 కోట్లుగా ఉన్న వ్యయాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.9.14 లక్షల కోట్లకు పెరిగాయి. 2023-24లో రూ.79,020 కోట్ల నికర లాభాలు నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది రూ.73,670 కోట్ల లాభాలు ఆర్జించింది.

### జియోకు బంఫర్ లాభాలు..

2023-24 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ జియో 13.2 శాతం పెరిగి రూ.5,337 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,716 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ.25,394 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో జియో స్థూల రెవెన్యూ 10.4శాతం పెరిగి రూ.1 లక్ష కోట్లను చేరగా.. నికర లాభాలు 11.48 శాతం పెరిగి రూ.20,607 కోట్లుగా నమోదయ్యాయి.

## జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు 25% పెంపు

న్యూఢిల్లీ :

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన ఫుడ్ డెలివరీ ఫీజు 25 శాతం పెంచింది. ప్రతి ఫుడ్ ఆర్డర్ మీద ఇకపై రూ.5 చొప్పున వసూలు చేయనున్నట్లు వెల్లడించింది. పెంచిన ఫీజు ఈ నెల 20 నుంచే అమల్లోకి వచ్చిందని తెలిపింది. ప్రారంభంలో ప్రతి ఆర్డర్ మీద రూ.2 చొప్పున వసూలు చేసిన ఫీజును గతేడాది అక్టోబర్‌లో రూ.3, జనవరిలో రూ.4లకు పెంచేసింది. తాజాగా రూ.5కు చేర్చింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్, లక్నో నగరాల్లో పెంచిన ఫీజును అమలు చేస్తున్నట్లు పేర్కొంది. ఏడాదికి దాదాపు 90 కోట్ల ఆర్డర్లను డెలివరీ చేస్తోంది.




బిజినెస్..

## ఎల్‌జికి 10 లక్షల ఎసిల ఆర్డర్




న్యూఢిల్లీ :

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జి ప్రస్తుత ఏడాదిలో 10 లక్షల యూనిట్ల ఎసి ఆర్డర్లను పొందినట్లు తెలిపింది. వివిధ శ్రేణీల్లోని తమ పోర్టుపోలియోలోని 77 మోడల్స్ ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. తమ ఉత్పత్తులు అధికంగా విద్యుత్‌ను ఆదా చేస్తాయని ఆ సంస్థ పేర్కొంది.

## టాటా మ్యాజిక్ 4 లక్షల యూనిట్ల అమ్మకాలు

న్యూఢిల్లీ :

టాటా మోటార్స్ తన టాటా మ్యాజిక్ అమ్మకాలను 4 లక్షల యూనిట్ల మైలురాయికి చేరినట్లు తెలిపింది. ఈ రెండు ఇంధనాల వాహనాన్ని 60 లీటర్ల సిఎన్‌జి, 5 లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఆవిష్కరించింది. 694 సిసి ఇంజిన్, పది సీటర్ల ఈ వాహనానికి 2 ఏళ్లు లేదా 72వేల కిలోమీటర్ల వారంటీతో అందిస్తుంది. గత కొన్నేళ్లుగా ఈ వాహనాలు విజయవంతంగా రాణిస్తున్నాయని టాటా మోటార్స్ ప్యాసింజర్స్ బిజినెస్ హెడ్ ఆనంద్ ఎస్ తెలిపారు.



# సభ ప్రాంగణాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్



వరంగల్, అక్షిత బ్యూరో:

24వ తేదీ మధ్యాహ్నం 3:00గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సభకు ముఖ్యమంత్రి హాజరువుతుండంతో ఈ సభ పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో పోలీస్ అధికారులతో పరిశీలించారు. సభ నిర్వహించబడే ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు, హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్ళింపు, ముఖ్యమంత్రికి కల్పించాల్సిన భద్రత ఏర్పాట్ల తో పాటు సభకు ప్రజలు చేరుకునే మార్గాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షా చేయడంతో పాటు అధికారులు బందోబస్తూ ఏర్పాట్లపై పలుసూచనలు చేశారు.

# దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

### ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు

### ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం

### భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :


దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార?ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్-జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరత్వాడా, బీహార్, జార?ండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో పాటు రానున్న మూడు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుందని ఐఎండీ పేర్కొంది.

# మమతా బెనర్జీ గుండాలను తలకిందులుగా వేలాడదీస్తాం

### మమతా బెనర్జీపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు

రాయ్‌గంజ్, అక్షిత ప్రతినిధి :

కేంద్రమంత్రి అమిత్ షా, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అమిత్ షా, మమతా బెనర్జీ వైఫల్యాలను ఎండగట్టారు. సీఏఏ చట్టం ప్రకారం హిందూ శరణార్థులందరికీ పౌరసత్వం లభిస్తుందని ఆయన చెప్పారు. రాయ్‌గంజ్ నుంచి బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న కార్తీక్ పాల్‌కి మద్దతు ఇచ్చేందుకు ఆయన బెంగాల్ వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 019లో రాయ్‌గంజ్ సీటును బీజేపీ గెలుచుకుంది. ఉత్తర బెంగాల్ స్థానం నుంచి తృణమూల్ ఎమ్మెల్యే కృష్ణ కళ్యాణిని పోటీకి దింపింది. రాష్ట్రంలోకి చొరబాట్లను మమతా బెనర్జీ ఆపనలేదని, చొరబాట్లను ఆపే సత్తా మోడీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. గతసారి మీరు 18 సీట్లు ఇస్తే మోడీ రామమందిరాన్ని ఇచ్చారు, ఈసారి మాకు 35 సీట్లు ఇవ్వండి, చొరబాట్లను ఆపుతాం అని అమిత్ షా అన్నారు. ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారిన సందేశ్‌ఖాలీ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సందేశ్‌ఖాలీలో తమ ఓటు బ్యాంకుపై ఎలాంటి ప్రభావం పడకుండా మమతా బెనర్జీ మహిళల్ని హించారని, హైకోర్టు జోక్యంతో ఈ రోజు నిందితులు జైళ్లలో ఉన్నారని అమిత్ షా చెప్పారు. తృణమూల్ నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలతో ఆ ప్రాంతం అట్టుడికింది. మహిళలు నిందితుల్ని శిక్షించాలని పెద్ద ఉద్యమం చేశారు.బంగ్లాదేశ్ చొరబాట్లను మమతా సమర్థిస్తున్నారని, బీజేపీకి ఓటేస్తే టీఎంసీ గుండాలను తలకిందులుగా వేలాడదీస్తామని, సరిదిద్దుతామని అన్నారు. టీఎంసీ అవినీతికి పాల్పడుతోందని, గతంలో గడ్డితో కప్పబడిన ఇళ్లలో ఉండే వారు ప్రస్తుతం నాలుగు అంతస్తుల ఇళ్లు కలిగి ఉన్నారని, కార్లతో తిరుగుతున్నారని, ఇదంతా ప్రజల డబ్బే అని అమిత్ షా అన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో కేంద్రం ఎయిమ్స్ ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు బీజేపీ మొదటిదశలో ఓటమిని గ్రహించిందని, అందుకే భయపడుతోందని, అందుకే నిరాధారమైన ప్రకటను ఇస్తున్నారని, కాషాయ శిబిరం ఘోరంగా పరాజయం పాలైందని మమతా బెనర్జీ సోమవారం ఆరోపించారు. సందేశ్‌ఖాలీ తమపై నింద జల్లేందుకు బీజేపీ వాడుకుంటోందని ఆరోపించారు. సీసీఏని పశ్చిమ బెంగాల్లో అనుమతించమని దీదీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఏఏ, ఎన్ఆర్సీని అనుమతించమని, మీరు దరఖాస్తు చేసుకుంటే విదేశీయులుగా మారిపోతారని ఆమె అన్నారు.



# శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారు

### కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా

### బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయి

### 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది

### కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

కొడంగల్, అక్షిత ప్రతినిధి :

శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

### పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వినతి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం తెలంగాణలోని పలు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎకస్ నేతలు, తదితరులు ఉన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా ఆత్రం సక్కు రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంటులో తెలంగాణ హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా మాలోతు కవితరెండు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే వచ్చే ప్రయోజనం ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# స్పీకర్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కారు

### బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవిలత ఫిర్యాదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కలిసి స్పీకర్‌పై బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవి లత కంప్లైంట్ చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల్లో గెలువడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తుందన్నారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి.స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలువడానికి అన్ని అబద్దపు ప్రచారాలను చేస్తుందని ఆయన అన్నారు. గ్యారెంటీల ముసుగులో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన ఏ గ్యారెంటీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని, బీఆర్ఎస్ తన పదేళ్ల హయాంలో ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ప్రజలు నరేంద్ర మోడీ మరోసారి గెలవాలని కోరుకుంటున్నారని, ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ స్పీకర్ ను కూడా వాడుకుంటుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు

### ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కెటిఆర్

రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

### కాలి బూడిదైన 16 కార్లు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతుంది. మండే భానుడు.. అగ్ని దేవుడిని ఆకర్షిస్తాడేమో తెలియదు కానీ వేసవిలో మాత్రం అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటుంది. కొన్ని సార్లు వీటి వల్ల ప్రాణనష్టం సంభవిస్తే.. చాలా సందర్భాల్లో మాత్రం ఊహించని రీతిలో ఆస్తి నష్టం వాటిల్లుతుంది. కోట్ల రూపాయల విలువైన సొత్తు అగ్నికి ఆహుతై.. బూడిద మిగులుతుంది. ఇక తాజాగా భాగ్యనగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన వల్ల లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఎందుకంటే ప్రమాదంలో 16 కార్లు బూడిదయ్యాయి. దాంతో భారీ ఆస్తి నష్టం ఏర్పడింది. ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటూ.. భాగ్యనగర వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వేసవి ప్రారంభం అయిన దగ్గర నుంచి నగరంలో నిత్యం ఎక్కడో ఓ చోట అగ్ని ప్రమాదాలు జరగుతూనే ఉన్నాయి. ప్రమాదాలను నివారించడానికి ఎన్ని చర్యలు చేపట్టినా.. ముంద జాగ్రత్తలు పాటించినా సరే.. అగ్ని ప్రమాదాలు మాత్రం ఆగటం లేదు. ఇక తాజాగా.. హైదరాబాద్ యూసఫ్‌గూడలో మంగళవారం తెల్లవారుఝామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సెకండ్ హ్యాండ్ కార్లు విక్రయించే 'నాని కార్స్' గ్యారేజీలో ఈ అగ్ని ప్రమాదం వెలుగు చూసింది. ఘటన చోటు చేసుకున్న గ్యారేజీలో మొత్తం 20 కార్లు ఉండగా.. వాటిల్లో 16 కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. కార్ గ్యారేజీ పక్కనే పక్కనే నివాస భవనాలు ఉండటంతో.. మంటలు అటు వ్యాపించి.. వాటికి అంటుకోకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. 20 కార్లలో 16 కార్లు కాలి బూడిదవ్వగా.. మరో నాలుగు కార్లకు నిప్పంటుకోకుండా అగ్ని మాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్ని మాపకశాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసే పనిలో ఉన్నారు. ఇక కొన్ని రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లాలోనూ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఫుట్‌పాత్ పక్కనే ఉండే 5 దుకాణాలు అగ్ని ఆహుతయ్యాయి. రాత్రి సమయంలో ప్రమాదం జరగటంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోలేదు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పిఠాపురంలో జనసేనాని నామినేషన్

### పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300

### అఫిడవిట్‌లో పేర్కొన్న నేత







**కాకినాడ, అక్షిత ప్రతినిధి :**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నటుడు నాగబాబు, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులోని నివాసం నుంచి పవన్ భారీ ర్యాలీగా బయల్దేరారు. ఈ ర్యాలీ చేబ్రోలు నుంచి పిఠాపురంలోని పాదగయ క్షేత్రం వరకు కొనసాగింది. జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ జాతీయ జెండా పట్టుకుని ప్రజలకు అభివాదం చేస్తుండగా ర్యాలీ ముందుకు సాగింది. ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు జనసేనాని తెలిపారు. గత 5 ఏళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ.114.76,78,300 (నూట పద్నాలుగు కోట్ల 76 లక్షల 78 వేల 3 వందల రూపాయలు)గా ఉంది. తన సంపాదనకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875 (47 కోట్ల 7 లక్షల 32 వేల 8 వందల డెబ్బై ఐదు రూపాయాలు), జీఎస్టీ రూపంలో మరో రూ.28,84,70,000 (28 కోట్ల 84 లక్షల 70 వేల రూపాయలు) పవన్ కళ్యాణ్ చెల్లించారు. ఎన్నికల అఫిడవిట్ లో పవన్ కళ్యాణ్ తన అప్పుల గురించి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కు ఓవరాల్ గా అప్పులు రూ.64,26,84,453 (64 కోట్ల 26 లక్షల 84 వేల 4 వందల 53 రూపాయలు) ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453 (17 కోట్ల 56 లక్షల 84 వేల 4 వందల యాభై మూడు రూపాయలు) అప్పుగా తీసుకున్నారు. వ్యక్తుల నుంచి పవన్ కళ్యాణ్ తీసుకున్న అప్పులు రూ.46,70,000 (46 లక్షల 70 వేల రూపాయలు) ఉన్నాయి. పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717 (రూ.3 కోట్ల 32 లక్షలు) విరాళాలు అందచేశారు.

# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

### రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు

### అధికారికంగా ప్రకటించకపోవడంతో సర్వత్రా చర్చ

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రఘురాం రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అయితే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ రఘురాం రెడ్డి ఆ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. నామినేషన్ దాఖలు చేసిన రఘురాం రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. తన భార్య నందిని కాకుంటే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి డిమాండ్ చేసినట్లు సమాచారం. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే రఘురాం రెడ్డికి ఇవ్వాలని మంత్రి పొంగులేటి కాంగ్రెస్ చీఫ్ వద్ద డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారనే చర్చ జరుగుతోంది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో ప్రయత్నించినట్టు పార్టీ అంతర్గత వర్గాల సమాచారం. అయినప్పటికీ వాళ్లందరి అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం పొంగులేటి వియ్యంకుడికి టికెట్ ఇవ్వడం రాష్ట్ర పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టడమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు ఓ హెచ్చరిక లాంటిదనే చర్చ జోరుగా జరుగుతున్నది.

# కేజ్రీవాల్, కవితలకు మరో 14 రోజుల రిమాండ్

## కవిత కేసుపై నేడు మరోమారు విచారణ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది. కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-లళై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరఫు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్నారంటేనే అర్థం అవుతుంది.. అరెస్ట్ చట్ట విరుద్ధంగా జరిగిందని. కవితకు వ్యతిరేకంగా శరత్, మాగుంట, శ్రీనివాసులు రెడ్డి రాఘవ,బుచ్చిబాబు వాంగ్మూలాలు ఇచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశాము. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ పిళ్ళై కవిత బినామీగా వ్యవహరించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వొద్దు. అరెస్ట్‌కు గల కారణాలపై కవిత సంతకం తీసుకున్నాం. గంటల్లో కవితను కోర్టు ముందు హాజరుపరిచాం. కవితను అరెస్ట్ చేయమని ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదు. కవిత అరెస్ట్ సందర్భంగా ట్రాన్సిట్ ఆర్డర్ అవసరం లేదు. ఈడీ జాతీయ దర్యాప్తు సంస్థ దీనికి దేశమంతా పరిధి ఉంది. పీఎంఎల్ఏ చట్టం కనుక అరెస్ట్‌కు ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదు. ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత బినామిగా అరుణ్ పిళ్ళై ఉన్నారు. ఇండో స్పిరిట్స్‌లో కవితకు 32 శాతం వాటా ఉంది. సౌత్ గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామిగా ఉన్నారు. దినేష్ అరోరా విచారణ సందర్భంగా అనేక అంశాలను వెల్లడించారు. బుచ్చిబాబు ఫోన్‌లో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన కీలక సమాచారం లభించింది' అంటూ ఈడీ తరపు లాయర్ జోయబ్ హుస్సేన్ కోర్టుకు తెలిపారు.

# మాది ప్యాకేజీ పార్టీ కాదు..ప్రజాస్వామ్య పార్టీ

### ఇండియా కూటమి అభ్యర్థి అప్పనర్సకే ఓటేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రచారం

**రంపచోడవరం, అక్షిత ప్రతినిధి :**

ప్యాకేజీ పార్టీ కాదు-సిపిఎం ప్రజాస్వామ్య పార్టీ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గిరిజన ప్రాంత పరిరక్షణ, అభివృద్ధి కోసం ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట.అప్పలనర్సకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పెద్దపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ? ప్యాకేజీ పార్టీ సిపిఎం కాదని ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ విప్లవ పార్టీ ఎర్రజెండా పార్టీ అని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.పోతురాజు, టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ? కోసంగినుండి పెద్దపాడు వరకు సుమారు 8 గ్రామాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. రోడ్డు పనులు ఆగిపోయాయని చెప్పారు. చాపరాయి మిద్దగా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి 8 గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర.భాస్కరావు, కొర్ర.దివ్య పాంగి.ఇంద్ర, వంతల.సుబ్బారావు, కొర్ర.నాయుడు, యేడబోయి.తౌడన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తేలికపాటి వర్షాలు

### వడాలులు కూడా వీచే అవకాశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:తెలంగాణలో రాగల రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే, బుధవారం నుంచి వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



# మూలం రమేశ్ నామినేషన్ దాఖలు

**నెల్లూరు, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఐ(ఎం) అభ్యర్థి కామ్రేడ్ మూలం రమేష్ మంగళవారం ఉదయం నామినేషన్ వేశారు. అంతకు ముందు ఏబీఎం కాంపౌండ్ వద్దనున్న బోసు బొమ్మ సెంటర్ నుండి విఆర్ హై స్కూల్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# ధాన్యానికి పెరుగుతున్న డిమాండ్

### ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గుచూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

# మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

### ఈదురుగాలులకే కూలిన వంతెన

### అర్థరాత్రి కూలడంతో తప్పిన ముప్పు

పెద్దపల్లి, పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు వంగినట్లు తెలుస్తోంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# రామ్‌చరణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

## బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్

ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.



# శబరి నుంచి ..నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించగా అనిల్ కాట్జ్ దర్శకత్వం వహించారు. చిత్రం దిడుదల దగ్గర పడుతుండడంతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యన్నారు. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.





# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.





# రజనీ చిత్రం ఫస్ట్ లుక్‌పై భారీ స్పందన

సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

## 30న విడుదల కానున్న టెన్త్ ఫలితాలు

## తెలంగాణ విద్యాశాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

# కన్నకొడుకే కాలాయముడు.గా మారే..?

## మహిళను హత్య చేసి సంపులో పడేసిన వైనం..

## స్థానికులు గుర్తించి దుండిగల్ పోలీస్ లకు సమాచారం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో. మంగళవారం 23 ఏప్రిల్**



ఓ మహిళను బండరాయితో మోది హత్యచేసి ఈడ్చికెళ్లి గొయ్యిలో పడవేసినట్లు సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సంఘటన వివరాలలోకి వెళితే నర్సాపూర్ మండలం,ఎర్రకుంట తాండాకు చెందిన లంబాడీ సక్కుబాయి(46) భర్త ఇప్పటికే చనిపోగా 3 కుమారులతో 4 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి డి. పోచంపల్లి సాయి పూజ కాలనీ సర్వే నంబర్ 120 లో ఉంటూ క్యాటరింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది,ఈ నెల 20వ తేదీ పని నిమిత్తం బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు,21న నీటిగుంతలో ఓ మహిళా మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు దుండిగల్ పోలీస్ లకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఫాస్ట్ మార్టం నిమిత్తం గాంధీ మార్చరీకి తరలించారు, కొడుకు శేఖర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం,కన్న కొడుకే మరో ఇద్దరితో కలిసి తల్లిని హతమార్చి నీటి గుంతలో పడేసినట్లు సమాచారం,ముగ్గురు నిందితులు పోలీస్ ల అదుపులో ఉన్నట్లు సమాచారం,పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది..

# వలిగొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

వలిగొండ:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణం లో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ పోలీస్ కవాతు నిర్వహించామని చౌటుప్పల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.వలిగొండ మండల కేంద్రంలోని మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్, పారామిలిటరీ బలకాలు స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ పోలీస్ కవాతును నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు భంగం కలవకుండా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు ప్రాణాలికతో క్రిటికల్ పోలీస్ స్టేషన్లో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సెంటర్ పోలీస్ షార్ట్స్, స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి షాగ్ మార్చ్ పోలీస్ కవాతును నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోని కాకుండా నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాపమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ వారిగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,స్థానిక ఎస్సై మహేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య రక్షణకు సిపిఎం ను గెలిపించండి -బిజెపి కూటమిని ఓడించండి

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల పిలుపు

**చేర్యాల,ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి:**



భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎం.డి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు,ఎం.డి అబ్బాస్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా చేర్యాల పట్టణ కేంద్రం లోని వాసవీ గార్డెన్ లో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశం శశిధర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన సిపిఎం అభ్యర్థి గెలిస్తేనే పార్లమెంట్లో ప్రజావాణిని వినిపించడానికి అవకాశం ఉంటుందని సూచించారు.గత 10 ఏళ్ల బిజెపి పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయి తప్ప సామాన్య ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. కావున శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు , కౌలు రైతులకు మేలు జరగాలంటే సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. యూ.పి.ఎ ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్ లో ఉండటం వల్ల ప్రజా అనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పోరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బిజెపినీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి,సీపీఎం రాష్ట్ర నాయకులు జగదీష్,అడివయ్య, సుధాకర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె గోపాల స్వామి,రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జి భాస్కర్, ఎస్ ఎల్లయ్య,చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో,జిల్లా కమిటీ సభ్యులు బి క్రిష్ణరెడ్డి,బండకింది అరుణ్, దాసరి ప్రశాంత్, ఆలేటి యాదగిరి,రవి, శారద,నవీన, తాడూరి రవీందర్, బాల్ నర్సయ్య, మరియు చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడికోసం లక్ష రూపాయల విరాళం అందజేసిన శ్రీనివాస్ రెడ్డి



## పలు గ్రామాల్లో ఎస్ ఆర్ ఆర్ తరపున పలు సేవా కార్యక్రమాలు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని జయరాం తండా లోని దుర్గమ్మ గుడి పెయింటింగ్ వివిధ ఖర్చులకోసం ఎస్ ఆర్ ఆర్ అధినేత పారుపాటి శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. మంగళవారం దుర్గమ్మ పండుగను పురస్కరించుకొని తమ గ్రామానికి విచ్చేసిన పరుపాటీ శ్రీనివాస్ రెడ్డికి తండ ప్రజలు డప్పు వాయిద్యాలు కోలాటాల మధ్య స్వాగతం పలికి శాలువ తో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఎస్ ఆర్ ఆర్ తరపున వివిద సేవా కార్యక్రమాలతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న శ్రీనివాస రెడ్డి మంచితనాన్ని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ల్యాతకుల మహేందర్ రెడ్డి, సంది అమ్మిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, రవితేజ సినీ ఆర్టిస్ట్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, ఎంపీటీసీ గోవింద నాయక్,అశోక్, ధర్మకర్త గుడి కమిటీ చైర్మన్ విజయ్ నాయక్ ఉపసర్పంచ్ యాకుబ్ రెడ్డి, రాజిరెడ్డి భూక్య రామ్ దాన్ కార్పొరేటర్ సుమన్ నాయక్, పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బురాన్ పల్లి గ్రామ పరిధిలోని నాను తండా లో మంగళవారం భానోత్ సతీష్–శైలజల వివాహ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హేమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కిరణ్ పాల్గొనారు.

# 35 లక్షలు విరాళం ఇచ్చిన ప్రభాస్ !

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలుగు చిత్ర పరిశ్రమలోని స్టార్ హీరోలలో రెబల్ స్టార్ ప్రభాస్ ఒకరు. రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పలు ప్రాజెక్టలలో పని చేస్తున్నాడు. అయితే.. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ఆసక్తికరమైన వార్త వైరల్ గా మారింది. తెలుగు మూవీ డైరెక్టర్స్ అసోసియేషన్ కు పెద్ద విరాళాన్ని అందించాడట ప్రభాస్. తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు 35 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని విరాళంగా ఇచ్చాడట ప్రభాస్. ఇదే విషయాన్ని దర్శకుడు మారుతీ ధృవీకరించారు. ప్రభాస్ గతంలో కూడా వివిధ సంఘాలకు విరాళాలు ఇవ్వడం ద్వారా తన మంచి మనసును చాటుకోవడంలో చురుగ్గా ఉన్నాడు. మే 4న దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ ఏడాది టాలీవుడ్‌లో దర్శకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. మే 4న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో దర్శకుల దినోత్సవం జరగనుంది. ప్రముఖ నటీనటులు, దర్శకులు మరియు సాంకేతిక నిపుణులకు ఆహ్వానాలు పంపబడ్డాయి. అయితే.. ఈ తరుణంలోనే.. తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు 35 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని విరాళంగా ఇచ్చాడట ప్రభాస్.

# చిరు జల్లులతో తడిసి ముద్దైన ఢిల్లీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని ఢిల్లీలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చిరు జల్లులతో నగరం తడిసి ముద్దైంది. చల్లని గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. దీంతో ఢిల్లీ ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందారు. గత కొద్ది రోజులుగా వేడి గాలులతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంగళవారం సాయంత్రం హఠాత్తుగా మబ్బులు కమ్ముకున్నాయి. దీంతో పలు చోట్ల వర్షం కురిసింది. రాజధాని ప్రాంతం ఒక్కసారి చల్లబడడంతో ప్రజలు బయటకు వచ్చి ఉల్లాసంగా గడిపారు. ఢిల్లీలో ఇటీవల గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటింది. వేసవి కాలం ప్రారంభమైన దగ్గర నుంచి వేడిగాలులతో పౌరులు ఆందోళన చెందుతున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రభావంతో మెట్రో వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో తేలికపాటి వర్షం కురిసింది. ఆర్కేపురంలో గాలులతో పాటు వర్షం కురిసింది. భారత వాతావరణ శాఖ ఇటీవల అనేక రాష్ట్రాలకు ముఖ్యంగా తూర్పు భారతదేశంలోని హీట్‌వేవ్ హెచ్చరికను జారీ చేసింది.

# హనుమాన్ శోభయాత్ర

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలో వీరహనుమాన్ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి శోభయాత్ర కాషాయ జెండాలు చేతపట్టి భక్తులు భారీ ఆంజనేయ విగ్రహంతో పట్టణంలో డిజే భక్తి గీతాల మధ్య నృత్యాలు, కోలాటలు ఆడుతు పిల్లలు, పెద్దలు, మహిళలు శోభయాత్ర నిర్వహించారు. తొలుత ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జరిగిన సభలో సిద్దిపేట పీఠధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరాధర్మజ హిందూ ధర్మ రక్షణ కోసం పాటు పడాలని ఉపదేశం చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు కమలాకర్ రెడ్డి, సిహెచ్ వెంకటరమణ రావు, రామకృష్ణ, మందడి లక్ష్మమ్మ పాల్గొన్నారు.







Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 24 ఏప్రిల్ 2024 | పేజీలు : 8


# నేడు కేసీఆర్ పోరుబాట

## మిర్యాలగూడలో షురూ పార్లమెంట్ ఎన్నికల ప్రచార రోడ్డు షో ప్రారంభం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన పోరుబాట, పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే పోరుబాట, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ ప్రారంభోత్సవాన్ని కెసిఆర్ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీల పేరిట ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండ కట్టేందుకు పోరుబాట,...మిగతా 2లో



## ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ...

వార్త 8లో



వార్త 2లో

# దుకాణలపై దాడి

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ..కమీషనర్



## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

వార్త 8లో

## హనుమాన్ శోభ యాత్ర ప్రారంబించిన రాధ మనోహర్ దాస్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రంగశాయిపేట్ మహంకాళి దేవాలయం దగ్గర నుండి ఏర్పాటు చేసిన వీర హనుమాన్ శోభాయాత్రను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన హిందూ ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్.స్థానిక హనుమాన్,రామ భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ పుస్తక దినోత్సవం, ఆంగ్ల భాషా దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ గ్రంథాలయంలో ఇంగ్లీషు లాంగ్వేజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష, పుస్తక అధ్యయనం ప్రాముఖ్యతపై మంగళవారం సదస్సు నిర్వహించారు. పాఠశాల ముగింపు సందర్భంగా వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడం కోసం విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం...మిగతా 2లో



## భువనగిరి పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేసిన బూర నరసయ్య గౌడ్ ...

వార్త 8లో

# నేడు కేసీఆర్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కు మిర్యాలగూడ నుండే ప్రారంభించనున్నారు . ఈ సందర్భంగా పట్టణంలో భారీ స్థాయిలో నిర్వహించే రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని భాస్కర్ రావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు పోరుబాట కార్యక్రమం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం, భారీ రోడ్ షో మిర్యాలగూడ బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి రౌండ్ (రాజీవ్ చౌక్) వరకు కొనసాగి అక్కడే పార్టీ శ్రేణుల ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ మరియు అన్నీ మండలాల పార్టీ కమిటీ అధ్యక్షులు,కార్యవర్గం, గ్రామ మరియు టౌన్ వార్డుల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు రైతు విభాగం, మహిళా విభాగం, యువజన విభాగం, విద్యార్థి విభాగం, బీసీ , సీ విభాగం, ఎస్టీ విభాగం, మైనారిటీ, సోషల్ మీడియా పార్టీ అధ్యక్ష, అభిమానులు సకాలములో హాజరై కెసిఆర్ పాల్గొనే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## వాహనాల తనిఖీలో పట్టుబడిన రూ" సీజ్ చేసిన సీఐ




**చేర్యాల,ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మంగళవారం చేర్యాల సిఐ శ్రీను, ఎస్ ఐ దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పొద్దుటూరి వెంకటేష్ గ్రామం ఎల్లుపల్లి, తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న 62050/- వేల రూపాయలను సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం, లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రయాణించే ఏ వ్యక్తి అయినా 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సీఐ సూచించారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఆర్టీసీ బస్ స్టేషన్ లలో అధిక ధరలకు శీతల పానీయాలు, తాగు నీటి బాటిల్లు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెడ్తామని ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ డిపో తనిఖీ కోసం వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వందలాది మంది ప్రయాణికుల నుండి అధిక ధరలపై కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఎండి సజ్జనార్ జూం కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారని వారి ఆదేశాలమేరకు బస్ స్టేషన్ ఆవరణలోని వ్యాపారులు ప్రయాణికులకు ఎమ్మార్పి కాకుండా అధిక ధరలకు విక్రయించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద గత నెల వరకు 47 లక్షల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా నేడు 55లక్షలకు చేరారని ఆయన అన్నారు.

### ఆర్టీసీని అగ్రస్థానంలో నిలపాలి

తొలుత మిర్యాలగూడ ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ తనిఖీ అనంతరం డిపోలో మార్చి నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, కెఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు 20 మందిని ఈడి పురుషోత్తం ఘనంగా శాలువాలతో సన్మానించి క్యాష్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షే లక్ష్యం కింద నల్లగొండ రీజియన్ లో రూ.8లక్షలు సాధించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఆర్టీసీ ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్)మాధవి, స్థానిక డిఎం బి. పాల్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భారతిబాయి, ఎంఎఫ్ పి. యాదగిరిలున్నారు. అనంతరం డిపోలో మొక్కలు నాటారు.




# విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



(మొదటి పేజీ తరువాయి)


కోసం చదవాల్సిన పుస్తకాల గురించి ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎం అనిల్ కుమార్, ఉమాశంకర్ జియావుద్దీన్ సైదమ్మ అనిత సైదులుట లీగల్ లిటరసీ క్లబ్ ప్రభాకర్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా మంచి పుస్తకం వారు ప్రచురించిన బాల సాహిత్య పుస్తకాలను బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్రెడ్డి మాట్లాడుతూ పుస్తకం ఆవశ్యకతను ఇంగ్లీష్ ప్రాముఖ్యతను వివరించారు. ఆంగ్లాన్ని ఇష్టపడి నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞానాన్ని సులభంగా పొందవచ్చన్నారు. ప్రపంచంలోనే అన్ని భాషల్లోకి అనువదించబడ్డ షేక్స్పియర్ సాహిత్యం ఆయన జన్మదినం వర్ధంతి సందర్భంగా ఇంగ్లీషు దినోత్సవంగా, పుస్తక పఠనం పట్ల పిల్లలు, పెద్దలకు అభిరుచిని పెంపొందించడం ప్రపంచ పుస్తక దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో మానవ విలువలు పెంపొందాలంటే షేక్స్పియర్ రాసిన మర్చంట్ ఆఫ్ వెనిస్ లాంటి రచనలను అధ్యయనం చేయాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఇతర పుస్తకాలను, కథలను, కవిత్వాన్ని ఇతర సాహిత్యాన్ని సెలవుల్లో అధ్యయనం చేయడానికి విద్యార్థులు ప్రయత్నించాలని ఆంగ్లో పాధ్యాయులు జియావుద్దీన్, సైదులు, ఉమాశంకర్, సైదమ్మ, అనిత, ప్రభాకర్లు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల రీసెంట్ రిఫ్లెక్షన్ కార్యక్రమంలో ఆంగ్ల భాషలో కవిత్వం రాసిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు.

## దుకాణలపై దాడి

### నిషేదిత ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ..కమీషనర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని దుకాణాలను మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీ నిర్వహించి సుమారు 30 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇస్లాంపురలోని కిరాణా షాపులు, ఇతర చిన్న దుకాణాలను తనిఖీ చేసి 120 మైక్రోన్ కంటే తక్కువ సాంద్రత ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించవద్దని దుకాణదారులకు మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. మొదటి తప్పుగానిషేధిత కొంత ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకున్నామని రెండోసారి కనిపిస్తే జరిమానా, కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. దుకాణదారులు తమ దుకాణాలకు వచ్చే ఖాతాదారులకు గోనె సంచులు గాని, బట్ట సంచులు గాని తీసుకు వస్తే విక్రాయిస్తామని అవగాహనా కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఆయన కోరారు. అదేవిధంగా మామిడి పండ్లు నిల్వ చేసే మండిలను తనిఖీ చేశారు. కార్బైడ్ తో పక్వానికి తీసుకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రకృతి పరంగా పండిన మామిడి పండ్లను విక్రయించాలని కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.



# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## బి గ్రేడ్ గా పరిగణించిన దాన్యాన్ని ఏ గ్రేడ్ గా గుర్తించాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతుల సమస్యపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాదించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం ఐకేపి కేంద్రంలో దాన్యం పరిశీలించి అనంతరం మాట్లాడుతూ రబీ సిజన్ వరి కోతలు ప్రారంభమై నెల రోజులు పూర్తికావస్తున్నా ఇప్పటికీ ముప్పై శాతం కొనుగోలు ప్రక్రియ జరగలేదన్నారు. వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు,ఈదురు గాలులకు పండించిన దాన్యం నేలపాలవుతుందన్నారు. గన్నీ బ్యాగుల కొరత మూలంగా కొనుగోలు వేగవంతం జరగడంలేదన్నారు. సంబందింత జిల్లా,మండల అధికారులు,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పిఎసిఎస్,ఐకేపి వారు మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కై ఎ గ్రేడుగా పరిగణించాల్సిన దాన్యాన్ని బి గ్రేడుగా పరిగణిస్తూ రైతులకు నష్టం చేస్తున్నారు. 26 రకాల దాన్యాన్ని ఏ గ్రేడుగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉండగా ఆ దిశగా ఎంపిక జరగడం లేదు.లోడ్ చేసిన లారీలను వెంటనే అన్ లోడ్ చేయకపోవడంతో లారీల కొరత ఏర్పడుతుంది.ప్రభుత్వ అధికారులు ప్రతీ సంవత్సరం రైతులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. తూకం వేసిన 48 గంటల లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు.ఇప్పటికి బి గ్రేడ్ గా గుర్తించిన దాన్యానికి ఏ గ్రేడ్ గా గుర్తించి ఐకేపి కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య,యంపిటిసి బడుగు రమేష్,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితర రైతులు దాడి సుభాష్ రెడ్డి,కట్ట లక్ష్మారెడ్డి,కె.యాదగిరి రెడ్డి,మల్లయ్య పాల్గొన్నారు.

# పోలీసులు ఫ్లాగ్ మార్చ్




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

వలిగొండలో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని దాసిరెడ్డిగూడెం నుండి. వలిగొండ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీసులు ఫ్లాగ్ మార్చు నిర్వహించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు పకడ్బందిచర్యలు చేపతున్నారు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సురక్షితంగా హుజరిగేందుకు ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్లాగు నిర్వహించారు.

# అక్రమ షెడ్ల నిర్మాణాలపై కూల్చివేతలు...

## -నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్లు నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు...

## -కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో.**





మంగళవారం 23 ఏప్రిల్ దుండిగల్ పురపాలక పరిది లో అక్రమ నిర్మాణాల షెడ్ల పై కూల్చివేతలు చేపట్టారు.దుండిగల్ పురపాలక లో నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న అక్రమ భారీ షెడ్ల నిర్మాణాలు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పలు అక్రమ నిర్మాణలు, షెడ్లు ను పురపాలక టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్ల పై చర్యలు చేపట్టారు.నిబంధనలు ఉల్లంగించి నిర్మించిన పలు అక్రమ నిర్మాణాల ను గుర్తించిన అధికారులు పురపాలక లో రూల్స్ ప్రకారం నోటీసులు జరిచేసారు. అయినా నిర్మాణాలు ఆపకపోవటం తో పురపాలక కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు టీపీవో అధికారి సంజు నా టౌన్ ప్లానింగ్ సిబ్బంది జెసిపితో కూల్చివేత లు చేపట్టారు.అయితే కొన్ని నిర్మాణాల పైన మాత్రమే చర్యలు తీసుకున్నారని మిగితా వాటిని అధికారులు ఎందుకు చూసి చూడనట్లుగా వదిలేస్తూ కొన్నిటిపైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి ఏది ఏమైనా దుండిగల్ పురపాలక లో పుట్టగొడుగులు లాగా షెడ్ల పై చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా భారీ షెడ్ల నిర్మాణాలకు పురపాలక ఆదాయానికి గండి కొట్టే విధంగా. ప్రజా ప్రతినిధుల సిఫారసులకు వెనకడుగు వేయొద్దంటూ చట్టం ఎవరికి చుట్టం కాదుగా అనే విధంగా చర్యలు చేపట్టాలని దుండిగల్ పురపాలక ప్రజలు కోరుతున్నారు.

# గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన మేడి హరికృష్ణ

## ఆసరా స్వచ్చంధ సేవా సంస్థ చైర్మన్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. దీంతో వీరిని మంగళవారము ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో 14 మంది గురుకుల పరీక్ష వ్రాయగా అందులో 10మంది విద్యార్థులకు గురుకులంలో సీట్లు సాధించారు.ఎలాంటి కోచింగ్ లేకుండా ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్యర్యంలో ఇచ్చిన స్టడీ మెటీరియల్ తో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పరీక్షలు రాసి సీటు సాధించడం అభినందనీయం అన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య వరమని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.అడమ్మ,పి.భార్గవి, సంస్థ సభ్యులు,మరియు తల్లిండ్రులు పాల్గోన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన ఎల్.బి నగర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**





కర్మంఘాట్ హనుమాన్ మందిరం నుండి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి,మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో కలిసి జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ %ഢ% కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ బంధువులు వేలాదిగా యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరి భక్తిశ్రద్ధలతో "జై శ్రీరామ్ - జై జై హనుమాన్" అనే నినాదాలతో వీర హనుమాన్ విజయ యాత్రను ముందుకు సాగుతూ చంపపేట్ నుండి సరూర్నగర్ నుండి సైదాబాద్ అక్కడ నుండి ఎంతో అంగరంగ వైభవంగా డీ.జె పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో తాడ్బండ్ హనుమాన్ మందిరం వరకు ఎంతో ఘనంగా ఈ విజయ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు, ఎమ్మెల్సీ ఎవియన్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సోమ రంగారెడ్డి జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, బిజెపి సీనియర్ నాయకులు, హిందూ బంధువులు మరియు వీర హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ నామినేషన్‌కు భారీగా తరలిన బిజెపి నాయకులు

**చేర్యాల,ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి:**



బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం చేర్యాల పట్టణ మరియు వివిధ గ్రామాల నుండి బిజెపి అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ కు మద్దతుగా భారీగా తరలి వెళ్లిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తోకల ఉమారాణి, బిజెపి మండల అధ్యక్షులు కాసెట్టి పాండు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ తో కలిసి బిజెపి జెండా ఊపుతూ వాహనాలను ప్రారంభించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం రావడం ఖాయమని, మూడవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కావాలంటే ప్రతి గ్రామంలోని ప్రజలందరూ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భువనగిరి తరలి వెళ్ళిన వారిలో పట్టణ నాయకులు, మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా అంబటి ఈశ్వర్




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు అంబటి సుబ్బారావు కుమారుడు అంబటీ ఈశ్వర్ నియమితుడయ్యాడు.మంగళవారం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ ఆఫీసులో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి సంతోష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబటి ఈశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యత తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అందరినీ కలుపుకుపోతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు ఈశ్వర్ ను అభినందించారు.

# భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

## - నామినేషన్ కార్యక్రమానికి తరలిన బీజేపీ నాంపల్లి మండల శాఖ



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

భువనగిరి లో బిజెపి పార్టీ పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో మండలం నుంచి బయలు దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుదిమెట్ల సత్యం, ప్రధానకార్యదర్శిలు మంటిపల్లి శ్రీశైలం, భాస్కర్ నాయక్,యువమోర్చ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, గౌరు వెంకటయ్య, బొంత వెంకటయ్య, హరి కుమార్, కుందారపు లక్ష్మయ్య, ఉగ్గపల్లి యాదయ్య,కమిశెట్టి శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి విజయ యాత్ర



**సిద్దిపేట ఏప్రిల్ 23, అక్షిత ప్రతినిధి:**

పంచవటి హనుమాన్ మందిరం రంగంపల్లి నుండి సిద్దిపేట జిల్లా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీలో బజరంగ్ దళ్ సభ్యులు హిందూ బంధువులు వేలాదిగా యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరి భక్తిశ్రద్ధలతో "జై జై శ్రీరామ్ - జై జై హనుమాన్" అనే నినాదాలతో వీర హనుమాన్ విజయ యాత్రను ముందుకు సాగిస్తూ అంబేద్కర్ సర్కిల్ నుండి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి దాసాంజనేయ మందిరం వరకు ఎంతో అంగరంగ వైభవంగా డీ.జే పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఘనంగా ఈ విజయ యాత్రను ముగించారు, ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు, హిందూ బంధువులు మరియు వీర హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా బుషిపాక వెంకటయ్య నామినేషన్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పార్లమెంటు ఎన్నికల్లో నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామావాసి దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుసిపాక వెంకటయ్య మంగళవారం భువనగిరి ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అవినీతికర కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి 10 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు దేశాన్ని దోచిపెట్టిందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించి విపరీతమైన ధరలు పెంచి సామాన్యుడి నడి విరిచిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కోతి చేష్టలు మాని ప్రజా సమస్యల పరిష్కరించాలని ఆరు గ్యారంటీ లంటూ ఓదరగొడుతున్నారని ఈ రాష్ట్రం అభివృద్ధికి అవసరమైన ఎజెండా కాంగ్రెస్ వద్ద లేదని కాంగ్రెస్ఎంపీ అభ్యర్థుల లిస్టులో ఏ ఒక్క దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్ల పేర్లు ప్రకటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ రాష్ట్రంలో నిరుద్యోగుల పొట్ట కొట్టిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పులిగుజ్జు బాబు కోరే పరమేష్ బుషిపాక ప్రశాంత్ అనిల్ తదితరులుపాల్గొన్నారు.

# మంగళవారం రోజున పధ్నాలుగు (14) నామినేషన్లు - రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి :**

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గ స్థానానికి మంగళవారం పధ్నాలుగు (14) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన ఎంసీపిఐ(యు) పార్టీ, బిఎల్ఎఫ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో వనం సుధాకర్ రెండవ సెట్, బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ 3వ, 4వ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. వీరితో పాటు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐ ఎన్ సి) అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా గోనె శ్రీనివాస్ రెడ్డి, సోషల్ జస్టీస్ పార్టీ (ఎస్ జె పి) అభ్యర్థిగా ఫణి ప్రసాద్ కటకం, స్వతంత్ర అభ్యర్థిగా సప్తగిరి విశ్వకర్ణ, స్వతంత్ర అభ్యర్థిగా ఉమేష్ బోయా, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ పాషా, బ్లు ఇండియా పార్టీ అభ్యర్థిగా చింతలగారి వెంకట స్వామీ, అలెయెన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) శ్రీదేవి, స్వతంత్ర అభ్యర్థిగా గోవింద్ లాల్, స్వతంత్ర అభ్యర్థిగా మర్క సతీష్ సాగర్, యుగ తులసీ పార్టీ అభ్యర్థిగా బింగి రాములు, ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటి వరకు మొత్తం (37) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఖమ్మం యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అద్యక్షత ఈ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తుంబురి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచ్చార్జ్ ఖలీద్ మహ్మద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచ్చార్జ్ జీషన్ అహ్మద్ హాజరై యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని 5 లక్షల మెజారిటీ లక్ష్యంగా పని చేయాలని కోరారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కష్టంతోనే అధికారంలోకి వచ్చాము అని అన్నారు. మున్ముందు పెద్ద ఎత్తున ప్రచారం చేసి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేసే బాధ్యత యూత్ కాంగ్రెస్ తీసుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 5 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. తుంబురి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని అన్నారు. మీరు ఈ డోర్ టూ డోర్ క్యాంపెయినింగ్ ద్వారా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. 24/7 365 మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఆపద వచ్చినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అలాగే నేను అండగా ఉంటాం మిమ్మల్ని కాపాడుకుంటాం అని అన్నారు. క్రమశిక్షణ గల యువ నాయకులుగా మీరు ఎదగాలి అని నా ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విత్ ఐవైసి యాప్ ద్వారా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్ళాలి అని ట్రైనింగ్ ఇచ్చారు. అలాగే ఐవిఆర్ కాల్ ద్వారా కాంగ్రెస్ పథకాలు ఎలా తెలుసుకోవాలో వివరించారు. 9911041424 ఈ నెంబర్







కాల్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పథకాలు మన మొబైల్ ఫోన్ లో తెలుసుకోవాచ్చు అని వారు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల గృహాలకు వెళ్లి పార్టీ పథకాలు తెలిపే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అబీద్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల నరేష్, ప్రధాన కార్యదర్శులు గంగాధర్ బిచ్చాల అన్వేష్ బానోత్ సైదేశ్వర్ రావు సర్దార్ బాబు ఖమ్మం అసెంబ్లీ అద్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ మధిర అసెంబ్లీ అద్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి పాలేరు అసెంబ్లీ అద్యక్షులు బొల్లం మహేష్ యాదవ్ కొత్తగూడెం అసెంబ్లీ అద్యక్షులు గడ్డం రాజశేఖర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటి రమణ మారుతి కోటేశ్వరరావు గూగుల్ హర్ష నాయక్ భుక్య రవి రామకృష్ణ భుక్యా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రేమను ప్రపంచం అంత పంచాలి

వ్యవస్థాపక అధ్యక్షులు: పాస్టర్ అబ్రాహాము జాన్- కేరళ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం స్థానిక శాంతినగర్ 5వ వార్డు సూర్యాపేట. బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో తన నివాసంలో ఘనంగా సువార్త ఫుల్ గాస్పల్ చర్చ్ సేవకుల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు సువార్త చర్చ్ జనరల్ ప్రెసిడెంట్ పాస్టర్ అబ్రాహాము జాన్ - ఫ్యామిలీ కేరళ, మరియు సువార్త చర్చ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ ఆలమురు, పాల్గొని క్రీస్తు ప్రేమను ప్రపంచానికి పంచాలని అన్నారు. పాస్టర్ రెవ. తీగల జాన్సన్ నకిరేకల్ వారు తర్జుమా చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట నియోజకవర్గ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, చివ్వేంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రెవ. డా. పంది మార్క్ , పాస్టర్ దారావత్ సంసన్ నాయక్, పాస్టర్ యం రూబెన్, పాస్టర్ హెూసన్నా, పాస్టర్ గాబ్రియేల్, పాస్టర్ పి. వి. బోయాజ్ , పాస్టర్ భాస్కర్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ...

**- జనగామ జిల్లా విద్యాశాఖ ఆదికారి రాము ...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామచంద్రపురం గ్రామంలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాము సందర్శించారు. వివిధ అంశాలపై తల్లితండ్రులతో సంభాషించారు. వారి యొక్క అభిప్రాయాల్ని విన్నారు. రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఉత్తమ పాఠశాల గా అభివృద్ధి



చెందుతుందని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోని తమ పిల్లలను చేర్పించాలని తెలిపారు. తర్వాత విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శామ్మోహన్ రాజు , మండల నోడల్ ఆఫీసర్ డి వి ఎల్ ఎన్ మూర్తి , బచ్చన్నపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నీలం వేణు, ఉపాధ్యాయులు ఐలయ్య , ఉషారాణి , విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు. తమ విద్యార్థుల ప్రగతిని చూసి సంతోషించారు ...

# హాస్టల్ నిర్వాహకులకు పోలీసుల అవగాహన కార్యక్రమం.

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజు ఉదయం 11:30 గంటలకు, ఇబ్రహీంపట్నం ఏసిపి. కె.పి.వి.రాజు, సీఐ బి.సత్యనారాయణ, ఎస్సై వి.మరయ్య, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో మంగళ్ పల్లిలో గల అన్నీ బాయ్స్, గర్ల్స్ హాస్టల్ యొక్క యజమానులతో మీటింగ్ పెట్టడడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ లో సీసీ కామెరాలు పెట్టుకోవాలని, అందులో ఉన్న ప్రతి విద్యార్థి యొక్క పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, సెక్యూరిటీ ని పెట్టాలని, గర్ల్స్ హాస్టల్ లో ఉమెన్స్ స్టాఫ్ ని పెట్టాలని, విజిటర్స్ రిజిస్టర్ నిర్వహణ చేయాలని, సైబర్ క్రైమ్ గురించి తదితర విషయాలపై సూచనలు చేయడం జరిగింది.




# పోచారం గ్రామ శివారులో పేకాట రాయుల్ల అరెస్ట్

## 4-మొబైల్ ఫోన్లో, 3-మోటార్ సైకిల్, 2- సెట్ల కార్డులు ,6500/- నగదు స్వాధీనం

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం శివారులో మంగళవారం రోజు పూలకంటి రణవీర్ రెడ్డి వ్యవసాయ పొలంలో, కొంతమంది కలిసి పేకాట ఆడుతున్నారు అని సమాచారం రాగా, వెంటనే ఎస్సై మారయ్య , తన సిబ్బంది అయిన సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్, కోటేశ్వర్ రావు కానిస్టేబుల్, బాబు రావు కానిస్టేబుల్ లు కలిసి, అట్టి స్థలం దగ్గరికి వెళ్ళి ముగ్గురిని పట్టుకొని, వారి దగ్గరనుండి, 6500/- రూపాయల నగదు, 4-మొబైల్ ఫోన్లు ,3-మోటార్ సైకిళ్ళు, 2 సెట్ కార్డ్స్ స్వాదీన పరుచుకున్నారు. మరో ఇద్దరు పారిపోయినారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# చేవెళ్ల గడ్డ..బీఆర్ఎస్ అడ్డా కారు జోరులో ప్రత్యర్థి పార్టీలు కనుమరుగు... రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...





రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు అడుగడునా బి.ఆర్ఎస్ పార్టీ శ్రేణులు బ్రహ్మ రథం పట్టాయి. ఈ సందర్భంగా కిక్కిరిసిన కేటీఆర్ రోడ్ షో అదనపు ఆకర్షణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర నుండి ప్రధాన చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ నలుమూలల నుండి భారీ ఎత్తున విచ్చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషుల కు కేటీఆర్ అభివాదం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని కోరారు. అంతకముందు శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ శ్రీ తుల్జభవాని" అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి..ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ఎత్తున కార్ లా ర్యాలీ గా శేరిలింగంపల్లి లోగల తుల్జభవాని ఆలయంలో నుండి బయలుదేరి నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు వెళ్లి అక్కడినుండి కేటీఆర్ రోడ్ షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీమతి సబిత ఇంద్ర రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి , వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ , పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , శాసనమండలి సభ్యురాలు శ్రీమతి సురభి వాణి దేవి , ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, బండారు మోహన్ ముదిరాజ్ ,శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పులు 25 నుండి మే 8 వరకు పూర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



వరంగల్, అక్షిత బ్యూరో:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి పొందిన హనుమకొండ రెవెన్యూ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పుల వివరాల జాబితాను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వాటి ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పు ప్రతి ఓటరు కు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు బీఎల్వోల ద్వారా అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను అందించే ప్రక్రియ పై ఆర్డీవోలు స్థానిక తహసీల్దార్ల ద్వారా శిక్షణ అందించాలన్నారు. అదేవిధంగా మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు తెలియజేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసిల్దార్ రామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, మణి, ఎండి నేహాల్, రజినీకాంత్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మూడోసారి మోడీ రావడం ఖాయం ...

## - భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ నామినేషన్ కు తరలిన నాయకులు కార్యకర్తలు ...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం నుండి మండల బిజెపి అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ నామినేషన్ కు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, దోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బేజాడి బీరప్ప...మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే బచ్చన్నపేట మండలంలోని ప్రతి బూత్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద ప్రతి ఒక్క ఓటర్ మహాశయుడు గల్లీలో ఓటేస్తే ఢిల్లీలో మోడీ వస్తాడని పిలుపునిచ్చారు. బిజెపి గ్రామాలకు ఏం చేసింది అని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఒకసారి ఆలోచించండని అన్నారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాలకు ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం , వ్యక్తిగత మరుగుదొడ్లు , విద్యుత్ దీపాలు, వాడవాడలో పారిశుద్ధ్య చెత్త సేకరణ , గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పించడం , రైతులకు అనుసంధానమైన ఉపాది పనులు, గ్రామాలలో సి .సి రోడ్లు , క్లస్టర్ వైజ్ రైతు వేదిక లు, నర్సరీ లో హరితహారం మొక్కల పెంపకం , అంగన్వాడీలు , చిన్నారులకు, బాలింతలకు పౌష్టిక హహారం , వైకుంఠధామం స్మశానాక వాటికలు, డంపింగ్ యార్డ్ లు , కరోనా వ్యాక్సిన్లు ఉచితంగా మందులు, పేదలకు ఉజ్వల గ్యాస్ యోజన పథకం, రైతులకు పెట్టుబడి కింద కిసాన్ సమ్మాన్ యోజన , ఆయుష్మాన్ భారత్ పథకం, పేదలకు ఈశ్రం కార్డు లు , జన్ ధన్ ఖాతాలు , అటల్ భీమా యోజన ,
రైతులకు ఎరువులపై సబ్సిడీ లు ,సుకన్య సమృద్ధి యోజన నూతన గ్రామపంచాయితీలకు బిల్డింగ్ లు , గ్రామీణ సడక్ యోజన , ముద్ర లోన్ పథకాలు.ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం అమలు చేయడం జరిగిందన్నారు. ఇందుకు కార్యకర్తలు సోదరులు కూడా ప్రతి ఓటర్ ను కలిసి మనం చేసిన పనులు చెప్పుకుంటే చాలు , మన అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ అత్యధిక మెజారిటీతో పార్లమెంటుకు వెళ్లడం తధ్యమని అన్నారు. ఈ సందర్భంగా తరలిన బిజెపి శ్రేణులు , దొంతుల చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ పెండెం నాగేష్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ , ఓబీసీ మండలాధ్యక్షుడు జి. శ్రీనివాస్ , సీతారాములు , గీత సందీప్, బంగారు మహేష్ , బేజాడి సిద్దులు, మల్లేశం,రాజు, పలు గ్రామాల నాయకులు , బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు...



# మట్టిని అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు

సూర్యాపేట అక్షిత ప్రతినిధి

జిల్లాలో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా చెరువుల నుండి మట్టి తరలించడం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో మంగళవారం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల సమన్వయంతో అక్రమ మట్టి తరలింపు అడ్డుకుంటామన్నారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.



# కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలి.. కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజు ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మొగులమ్మ బస్తి, పీజేఆర్ నగర్, గణేష్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ ,సిక్కుల బస్తి, అంబేద్కర్ నగర్, జన్మభూమి కాలనీ,మహాత్మా గాంధీ నగర్ కాలనీలలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవీందర్రావు, మణి భూషణ్, నరేందర్ రెడ్డి, రామరాజు, కమలాకర్ రెడ్డి నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కుమార్ యాదవ్ , కేశవ్, స్రవంతి లతో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటులో భారతీయ జనతా పార్టీకి అత్యధిక మెజార్టీ ఓట్లు రావడం తథ్యం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కూడా అత్యధి కంగా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వస్తాయని సర్వేల ఆధారంగా అందరికీ తెలుస్తుందన్నారు.ఇప్పుడు ఉన్నటువంటి పార్లమెంటు సభ్యులు రంజిత్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఒరగబెట్టిం ది ఏమీ లేదని ఇప్పుడు కొత్తగా గెలిపిస్తే ఏం చేస్తాడో చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయనకు స్కాములు, స్కీములు తప్ప ప్రజలన్నా, అభివృద్ధి అన్న ఆయనకు అస్సలు పట్టదు అన్నారు.తప్పకుండా



భారతీయ జనతా పార్టీ గెలవగానే శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎంపీ కోటలో పెద్ద ఎత్తున నిధులు రాబట్టుకొని అన్ని ప్రాంతాలలో అభివృద్ధికి పాల్పడతామని తప్పకుండా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించి మన సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుందామని కోరుతూ గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ రావాలనే నినాదంతో అందరూ ముక్తకంఠంతో బిజెపి పార్టీకి ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకొచ్చి అవినీతి రహిత పాలన అందించి అభివృద్ధి చేద్దామని తెలిపారు.

# సర్వే పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వ సర్వేయర్

**భూదాన్ బోర్డు వారు 1972లో 50 ఎకరాల భూమిని 22 మందికి ప్లాట్ల రూపంలో కేటాయించారు.**

**అక్రమ పోలీస్ కేసులో పెడతామని భయభ్రాంతులకు గురిచేస్తున్న సంపన్న వర్గాలు**

**మా భూములు మాకు కావాలని ఎలాంటి నష్టపరిహారం వద్దని రైతులు ఆవేదన**

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో గల తట్టికాన దగ్గర మంగళవారం రోజు భూదాన్ బోర్డ్ భూ బాధితులు 22 మంది విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూదాన్ బోర్డు వారు 1972లో 50 ఎకరాల భూమిని ప్లాట్ నెంబర్ల వారీగా 22 మందికి పంచడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు పాసు పుస్తకాలలో, పహానిలో, బి1, ధరణి,రెవిన్యూ రికార్డులలో, కబ్జాలో కూడా ఇప్పటివరకు మేనే ఉన్నామని ధరణి పోర్టర్ లో మా పేర్లు నమోదు అయ్యాయి కానీ ముటేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఫామ్ రిజెక్ట్ అవడం జరుగుతుందని గత పది సంవత్సరాల కాలంలో మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గత



ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా మా రైతుల భూములు లాక్కొని, ప్రైవేటు సెక్టార్లకు ఎక్కువ ధరకు అమ్ముకోవడం జరిగింది. మా భూమి మాకు కావాలని మా భూమి దగ్గరికి వెళ్తే అక్రమ పోలీస్ కేసులు పెడతామని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేసారు .పురాణ హద్దులు ఏవైతే ఉన్నాయో వాటిని చెరిపేసి కొత్తగా రోడ్లు వేసి ఇవి మీ హద్దులు కావని మంగళవారం రోజున సర్వే పేరుతో మాకు నోటీసులు అందించి మా భూములను కలవకుండా మాకు సంబంధం లేని వేరే సర్వే నెంబర్లలో మాకు సంబంధం లేని భూములను కొలుస్తూ కాలయాపన చేస్తున్నారని ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని మా రైతుల భూములను రక్షించాలని ఈ విషయంపై ఇదివరకే స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని రికార్డుల ప్రకారం మా భూమి ఏదైతే ఉందో ఆ భూమి మాకు కావాలని మాకు ఎలాంటి నష్టపరిహారాలు వద్దని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం డివిజన్ యువనాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండా విజయ్ కుమార్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్ స్థానిక నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,అలీ,హరి, రాజన్ చందానగర్ డివిజన్ నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్పాహార పండ్ల పంపిణీ



**జవహర్ నగర్ అక్షిత ప్రతినిధి**


జవహర్ నగర్ కార్పొరేషన్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సామాజిక స్పృహ కలిగిన మహెూన్నత వ్యక్తి కిచ్చన్న లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ ఐ నాయకులు టి .కాలేష ఆధ్వర్యంలో అల్పాహార పండ్లు ఫలహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి 68 వ పుట్టినరోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు సుక్కమ బస్తిలో తన నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. మృదు స్వభావి స్నేహశీలి పీడిత వర్గాల నిర్వహించుకోవాలని టీ కాలేష షర్మిల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఆయన ఆర్థికంగా రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకున్నారు. ఆయు ఆరోగ్యాలతో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని పిల్లలు దేవుళ్ళు అంటారు ఆ దేవుళ్ళ దీవెనలు అందించాలని వారు ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేస్తూ పిల్లల రూపంలో దేవుళ్లను చూస్తూ ఆశీస్సులు కోరడం జరిగింది. ఈ పై కార్యక్రమంలో బస్తీ నివాస పిల్లలు మరియు కుటుంబ సభ్యులు షర్మిల షేక్ ముర్తుజా హైదర్ షేక్ అజ్మతుల్ హైదర్ నూర్ లైన్ ఫాతిమా పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి అధికార యంత్రాంగం కట్టుబడి పనిచేయాలి...

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి అధికార యంత్రాంగం కృషి చేయాలని సంక్షేమ ఫలాలను అందించి బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మత్స్యశాఖ ప్రగతిని సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును జిల్లా మత్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...
జిల్లాలో 732 చెరువులు కుంటలు 173 మత్స్యశాఖ సహకార సంఘాలకు 14 లక్షలకు లీజుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మత్స్యకారుల కు వర్తింపజేసే ప్రమాద భీమా క్రింద 21 మందికి 5 లక్షల బీమా చొప్పున మొత్తంగా ఒక కోటి ఐదు లక్షలు అందచేయడం జరిగిందన్నారు.చెరువులు కుంటలకు లీజు ద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలో నిర్ణీత వ్యవధిలో జమ చేయాలన్నారు. అదేవిధంగా మత్స్యకా రుల కుటుంబాల భద్రతకు ప్రభుత్వం కల్పించిన బీమా సౌకర్యం పై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలకు అందజేసే ఐదు లక్షల ప్రమాద బీమా నిర్ణీత వ్యవధిలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్, ఫీల్డ్ మెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ...

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్....**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వారావుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, అందుబా టులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటిక ప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. ఈ కేంద్రాల పరిశీలనలో డీఆర్డీఓ మొగులప్ప, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ధాన్య కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, పెనుబల్లి సత్తుపల్లి వేంసూరు మండలాల్లో పర్యటించి ధాన్య కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం కిష్టాపురం సదాశివునిపాలెం వేంసూరు మండలం కుంచపర్తి పెనుబల్లి మండలం గణేశునిపాడు చింతగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాలకు వచ్చి సరైన మద్దతు ధరను పొందాలని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం నీడ కల్పించడానికి టెంట్ కుర్చీలు త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లు తప్పని సరిగా చేయాలని కేంద్రం నిర్వహకులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల్లో కావాల్సిన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలన్నారు. .ఈ సందర్భంగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత పౌరసరఫరాల డిటీలు దర్గయ్య సత్యనారాయణ డిఎం అధికారులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు

**-ఆలయ మర్యాదలతో నామ అర్చకులు స్వాగతం**

**ప్రత్యేక పూజలు**

**-నామ అర్చకుల ఆశీర్వచనాలు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి నామ ను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి ప్రజలకు సేవల%శీ%దించాలని అర్చకులు దీవిస్తూ ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తాళ్లూరి జీవన్ మోరంపూడి ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్ నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా కోలా రాజు ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కమ్మ సంఘ%శీ% ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి దీవించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హెూటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి వారితో మాట్లాడారు.

# భువనగిరి పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేసిన బూర నరసయ్య గౌడ్ ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ స్థానానికి బిజెపి పార్టీ అభ్యర్థిగా బుర నర్సయ్య గౌడ్ మంగళవారం భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సందర్భంగా వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు భువనగిరి బిజెపి కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీలో పాల్గొనిన అనంతరం కలెక్టరేట్ లో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయ శంకర్ , రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ,బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , జిల్లా మండల నాయకులు జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప , అంకుగారి శ్రీధర్ రెడ్డి , జనగామ, చేర్యాల, బచ్చన్నపేట, కొమురవెల్లి, మద్దూర్, తరిగొప్పుల, నర్మేట, మండలాల నాయకులు బూతు స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ...

# విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తుండిపోతాయి

**-పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేసిన ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందవలసిందేనని విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తుండిపోతాయని పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వైవి)అన్నారు. ముదిగొండ మండలం వల్లభి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన్నీరు ప్రసాదరావు పదవీ విరమణ సభ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని శోభారాణి అధ్యక్షతన జరిగిన సభలో వైవి మాట్లాడుతూ ఆవాస ప్రాంతంలోని బడి వయసు గలిగిన ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించడం తను పనిచేసిన ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ చిత్తశుద్ధి అంకిత భావంతో పనిచేసి ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ప్రసాదరావు నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తారన్నారు. అనంతరం తన్నీరు ప్రసాద్ రావు ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు బంధువులు స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షులు బంక గురవయ్య ప్రధాన కార్యదర్శి సాంబశివరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్ పిఆర్టియు మాజీ అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్ యుటిఎఫ్ మండల బాధ్యులు సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మోహన్ రావు సత్య స్వరూపి హెచ్ ఎం అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మల్లికార్జున శర్మ వెంకటరామిరెడ్డి ప్రసాద్ రావు శ్రీనివాసరావు ముదిగొండ మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామాచారి సుబ్బారావు నరసింహారావు ప్రసాద్ రావు కుటుంబ సభ్యులు భాగ్యమ్మ వెంకటేశ్వర్లు ఉదయ్ కార్తీక్ శిరీష గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

